# వాహనాల ఘరానా మోసంలో వైసిపి నాయకులే ప్రధాన సూత్రదారులు

-జావిద్‌ఖాద్రి, తైక్వాండో బాబాలను విచారించండి
-మైనార్టీ నాయకుల డిమాండ్
-డిఎస్‌పి కార్యాలయం వద్ద నిరసనకు కార్యచరణ



మాట్లాడుతున్న మున్సిపల్‌వైస్‌చైర్మన్ షెక్షావలి, తదితరులు

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త

వాహనాల ఘరానా మోసంలో వైసిపి నాయకులే ప్రధాన సూత్రదారులని తెలుగుదేశం పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు అన్నారు. ఒక ఎల్రక్టానిక్ ఛానెల్‌తో మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ దొంగ టూవీలర్లు, 4 వీలర్ వాహనాలను ఉద్దేశించి దొంగ వాహనాలు అన్నీ జె.సి ప్రభాకర్‌రెడ్డి అనుచరులే కొనుగోలుకు పాల్పడ్డారని మైనార్టీలను అడ్డం పెట్టుకుని దొంగ వాహనాల స్కాంకు పాల్పడ్డారని పెద్దారెడ్డి ఆరోపించారు. ఈ విషయమై మున్సిపల్ వైస్‌చైర్మన్ షెక్షావలి, మైనారిటీ నాయకులు మాట్లాడుతూ ఈ దొంగ వాహనాలపై 2020లో వైసిపి ప్రభుత్వంలోనే పెద్దారెడ్డి ముఖ్య అనుచరులు, ఆయన పెద్దకుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి ప్రమేయంతో ఈ లావాదేవీలు 250 నుండి 300 వాహనాలు తాడిపత్రిలో వ్యాపార లావాదేవీలు చేశారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో అరెస్ట్ అయిన వారందరూ అప్పటి వైసిపి ప్రభుత్వంలో పోలీసుల అండదండలతో పెద్దారెడ్డి పెద్దకుమారుడు హర్షవర్ధన్‌రెడ్డికి ప్రతి వాహనం అమ్మకంలో 40 శాతం చెల్లించారని వీటి మధ్యవర్తులుగా జావీద్‌ఖాద్రి, తైక్వాండో బాబాలు వుంటూ లావాదేవీలు జరిపారని వైసిపి ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్ లేని వాహనాలు పట్టణంలో తిరుగుతున్నాయని పలుమార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి పోలీస్ అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఇందులో ప్రధాన నిందితులను ఎందుకు జైలుకు పంపడం లేదన్నది అర్థం కాని విషయమని ఇంకా వైసిపి నేతల ఒత్తిళ్ళకు లొంగుతున్నారా అన్నది తెలియడం లేదన్నారు. వీరిని జైలుకు పంపక పోతే పెద్దఎత్తున ఉద్యమం లేవనెత్తుతామని ఇందులో ప్రధాన నిందితులైన జావీద్‌ఖాద్రీ, తైక్వాండో బాబాలను ఏఎస్‌పి విచారించక పోతే త్వరలో తెలుగుదేశం పార్టీ నుండి డిఎస్‌పి కార్యాలయం ఎదుట నిరసనలు చేపడతామని హెచ్చరించారు. తైక్వాండో బాబా వద్ద 2 స్కూటీలు వున్నాయని, ఈ స్కూటీలు పోలీసులు ఎందుకు రికవరీ చేసి బాబాను విచారించడం లేదని ప్రశ్నించారు. బుధవారం ఆధారాలతో సహా సాక్షి కార్యాలయానికి వస్తామని తమ దగ్గర ఏమైనా ఆధారాలు వుంటే తీసుకొని చర్చకు వైకాపా నాయకులు రావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షెక్షావలి, అయుబ్ (ఫిల్టర్‌బీడీ), టాటా హాజీ, కౌన్సిలర్ హుస్సేన్‌బాష, ఖాదర్, ఫారుక్, నజీర్, హాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు సాంబశివారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జెడ్‌పిటిసి, వైసిపి నేత





ఆలూరు సాంబశివారెడ్డికి పుష్పగుచ్చం అందచేస్తున్న జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి

యల్లనూరు, జూలై 7 ప్రభాతవార్త

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆలూరు సాంబశివారెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా యల్లనూరు మండల జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు గొడ్డుమర్రి ఈశ్వర్‌రెడ్డిలు సోమవారం అనంతపురంలో ఆలూరు సాంబశివారెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పాటు పుష్పగుచ్చాలు అందచేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన భవిష్యత్తులో ఇంకా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

# సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన



ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న తెదేపా నాయకులు

యాడికి, జూలై 7 ప్రభాతవార్త

సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రంలోని 68, 69 బూత్‌ల పరిధిలోని అంకాలమ్మవీధి, ఆంత్రాలవీధి సోమవారం మండల తెదేపా నాయకులు గడపగడపకు తిరిగి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సుపరిపాలన ఏవిధంగా వుందని ప్రజాభిప్రాయాన్ని తెలుసుకున్నారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేసినట్లు నాయకులు తెలిపారు. తల్లికి వందనం, 4 వేల రూపాయల పెన్షన్, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాలు అమలు జరిగాయని వారు తెలిపారు. యాడికి పట్టణంలో తాగునీటి సమస్య గతంలో వుండటంతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆదేశాలతో నీటి సమస్య లేకుండా ప్రజలకు ప్రతిరోజు నీరు సరఫరా అవుతుండడంతో సమస్య పరిష్కారమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేరంగుల నాగశేఖర్, మధురాజు, పామిశెట్టి గోపి. డిష్ చందు, నంద్యాల రంగస్వామి, సెల్ పాయింట్ చాంద్‌బాష, కులశేకవ్, పాండు, సురేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్నదానం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 90 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, ఎంవి సుబ్బయ్య, వెన్నపూస నారాయణరెడ్డి, మొద్దుగాల్ల గంగాధర్, భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

-టిడిపి కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, పాల్గొన్న కార్యకర్తలు

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త

ఏ ఎన్నికలు వచ్చినా గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తాడిపత్రి పట్టణంలోని ఎమ్మెల్యే జె.సి ఇంటి ఆవరణలో తాడిపత్రి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తేనే నేను గెలిచానని. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయని ప్రతి నాయకుడు వారి గ్రామాల్లో ప్రజలతో మమేకమై వుండాలని ప్రతి ఒక్క నాయకుడు ప్రజలతో ఉన్నప్పుడే మన పార్టీ బలంగా వుంటుందని ఏ ఎన్నిక వచ్చినా గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే జె.సి కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో టిడిపి కౌన్సిలర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఎంఆర్‌పిఎస్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుట్లూరు, జూలై 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పుట్లూరు మండల ఇన్‌చార్జ్ పిడకల రాజారత్నం మాదిగ, పుట్లూరు మండల అధ్యక్షులు నరేష్ మాదిగ, నూతన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి మాదిగ ఉపకులాల కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటంతో మాదిగలకు ఉప వర్గీకరణ సాధించి పెట్టి వెయ్యి తరాల భవిష్యత్తు కల్పించాడన్నారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ పుట్లూరు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా కమిటీ గౌరవాధ్యక్షునిగా రామాంజనేయులు, కమిటీ సభ్యులుగా జీవన్‌కుమార్, లక్ష్మినారాయణ, నరసింహ, ఉమేష్, పెద్దిరాజు, నాగేంద్ర, చిన్న ఓబులపతి, వెంకటసుబ్బరాయుడులను ఎన్నుకున్నారు.

# తాడిపత్రిలో భారీ అగ్ని ప్రమాదం



అగ్నిప్రమాదం జరుగుతున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని యల్లనూరు రోడ్డులో వున్న పప్పుల బట్టీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్ని ప్రమాదంలో మంటలు ఎగిసిపడటంతో స్థానికులు ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారాన్ని అందచేశారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపు 2 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు లోకేష్ కోరుతున్నాడు.

# లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేసిన లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని కడప రోడ్డులో వున్న రవితేజ పంక్షన్‌హాల్‌లో లయన్స్ క్లబ్స్ నూతన కార్యవర్గం (2025-26) ప్రమాణస్వీకారం కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇందులో భాగంగా లయన్స్ క్లబ్ తాడిపత్రి అధ్యక్షునిగా టి.సంజీవరెడ్డి, కార్యదర్శిగా టి.నారాయణస్వామి, కోశాధికారిగా లక్ష్మినారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అలాగే లయన్స్ క్లబ్ తాడిపత్రి మహిళ అధ్యక్షురాలిగా జ్యోతిలత, కార్యదర్శిగా లక్ష్మీ, కోశాధికారిగా హైమావతి, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

# భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు

- మండల వ్యాప్తంగా పెద్దసరిగెత్తు
- జలధికి తరలిని పీర్లస్వాములు



జలదికి వెళుతున్న పీర్ల స్వాములు

యాడికి, జూలై 7 ప్రభాతవార్త

పోలీసుల బందోబస్తు మధ్య సోమవారం మొహరం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని యాడికి, రాయలచెరువు, చందన లక్షుంపల్లి తదితర గ్రామాల్లో ఆది, సోమవారాల్లో పెద్ద సరిగెత్తు, అనంతరం జలధికి పీర్ల స్వాములు తరలివెళ్లాయి. పెద్దసరిగెత్తును పురస్కరించుకొని పీర్ల స్వాములు అగ్నిగుండం ప్రవేశించాయి. ముజావర్లు భక్తులు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో పీర్ల స్వాముల వెంట అగ్రిగుండంలోకి ప్రవేశించారు. ఆయా పీర్ల చావిడిల యందు భక్తులు చక్కెర చదివింపులతో పాటు, స్వాములవారికి పూలమాలలతో పాటు టెంకాయలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆనవాయితీలో భాగంగా రాయలచెరువు - చందన గ్రామాల పీర్ల స్వాముల కలయిక, ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని, సోదర భావంతో అందరికీ ఆదర్శంగా నిలవాలన్నదే ఈ కలయిక ప్రధాన ఉద్దేశ్యని గ్రామ పెద్దలు తెలిపారు. సోమవారం పీర్ల స్వాములు జలదికి తరలి వెళ్లాయి. హిందూ ముస్లిం భక్తులు తరతమ భేదం లేకుండా ఈ పీర్ల పండుగలో పాలుపంచుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఈరన్న, ఎస్ఐ రమణ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# మండల తెదేపా గ్రామ కమిటీల నియామకాలపై సమావేశం



గ్రామ కమిటీలకు హాజరైన మండల తెదేపా నాయకులు

నల్లచెరువు జూలై 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గీత మందిరం నందు. మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు నల్లచెరువు మండలంలోని .13 పంచాయతీలు నాయకులు కార్యకర్తలతో. వారి సమస్యలను చర్చించి గ్రామ కమిటీల నియామకాలపై స్థానిక నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతుందని. గతంలో ఎన్నడూ లేని విధంగా మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులు దూసుకు వెళ్తున్నాయని. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గం ను అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని. గ్రామస్థాయి నుండి అందరూ కలిసిమెలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని. తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి. జిల్లా మైనారిటీ నాయకులు బషీర్ అహ్మద్. మాజీ జడ్పిటిసిలు అబ్దుల్ ఖాదర్. నాగభూషణ నాయుడు. మాజీ ఎంపీపీ మాబు సాబ్. మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్లు తవలం వేణు. ఎద్దుల అంజనప్ప. సర్పంచులు హర్షవర్ధన్ నాయుడు. లక్ష్మీపతి నాయుడు.. నాను నరసింహులు. క్లస్టర్ ఇంచార్జ్ గుత్త ప్రసాద్. కిరణ్ నాయుడు. నాగరాజు. సతీష్ చౌదరి. ప్రసాద్ నాయుడు. గిలీట్ వెంకటరమణ. పి కొత్తపల్లి వీర. బయరెడ్డి. జక్క లక్ష్మీ నారాయణ. దేరంగుల తిరుపాల్. జే రామాంజనేయులు. జయరాం రెడ్డి. మేకల వేణుగోపాల్. లతోపాటు తదితరులు కార్యకర్తలు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

కదిరి, జులై 7 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎంఈఎఫ్, ఎమ్మార్పిఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్‌లు మాట్లాడుతూ.. మాదిగ హక్కుల కోసం అహర్నిశలు పోరాడుతున్న మహనీయుడు మందకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎంఈఎఫ్ నాయకులు ఆనంద్, శ్రీనివాసులు, చిన్నప్పయ్య, పలక ఆంజినేయులు, ప్రభాకర్, పుల్లన్న, నాగరాజునాయక్, అనిల్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# 9న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో బైకు ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

కదిరి, జులై 7 ప్రభాతవార్త

ఈ నెల 9వ తేదిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వివిధ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ దేశ వ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామన్నారు. సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సాంబశివ, జగన్‌మోహన్, ముస్తక్ అలీ, రామ్మోహన్, బాబ్‌జాన్, ఆంజినేయులు, సివిల్ సప్లై నాయకులు శివప్రసాద్, ఫక్రుద్దీన్, మున్సిపల్‌యూనియన్ నాయకులు, రైతు సంఘం నాయకులు శివన్న, సుధాకర్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనం అదుపుతప్పి ఒకరికి గాయాలు





తనకల్లు, జూలై 7 ప్రభాతవార్త

తనకల్లు మండలం మండ్లిపల్లి వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడిన సంఘటనలో కదిరికి చెందిన మహమ్మద్‌అబుజార్‌కు కుడి కాలు ఫాక్చర్ కాగా, తన్వీర్ తలకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వందేమాతరం టీం వెంటనే స్పందించి ఉచిత అంబులెన్స్‌లో గాయపడిన వారిని కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

క్షతగాత్రున్ని ఆసుపత్రికి ← తరలిస్తున్న దృశ్యం

# నూతన తహసిల్దారుగా జమానుల్లా ఖాన్



నల్లచెరువు జూలై 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయమునకు నూతన తహసిల్దారుగా టి.ఆర్ జమానుల్లా ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ కదిరి ఆర్డీఓ కార్యాలయంకు బదిలీపై వెళ్లారు. నూతన తహసిల్దార్ మాట్లాడుతూ సాధారణ బదిలీలో భాగంగా రామగిరి మండలం నుండి నల్లచెరువు బదిలీ అయ్యి వచ్చానని. తెలుపుతూ రెవిన్యూ సమస్యల పట్ల ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామ ప్రజలకు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అర్హులైన వారికి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు.

# నేడు నల్లమాడ మండలంలో తొలి అడుగు

హాజరుకానున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ జూలై 7 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నల్లమాడ మండలం మసక వంకపల్లి పంచాయతీలో మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు కలసి ఇంటింటికీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు కన్వీనర్ మైలే శంకర, ఎమ్మెల్యే పి ఆర్ ఓ సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త

పట్టణంలో ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవంతో పాటు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు లాయర్ ప్రతాప్‌రెడ్డి, బిజెపి తాడిపత్రి నియోజకవర్గ కన్వీనర్ రంగనాథ్‌రెడ్డి, మైదుకూరు ఆంజనేయులు, జమల్ పాల్గొన్నారు. అలాగే ఎంఆర్‌పిఎస్ నాయకులు భగత్‌సింగ్‌నగర్‌లో దండోరా జెండా ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు. తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మెయిన్ రోడ్డు పక్కన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు పింఛను పెరిగిందంటే మందకృష్ణ మాదిగ దండోరా ఉద్యమం పోరాటం వలనే అన్నారు. 30 సంవత్సరాల దండోరా ఉద్యమం పోరాటాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడి గుర్తించే విధంగా పోరాటం చేయడం వల్లే ఈ రోజు ఎస్‌సి వర్గీకరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంబయ్య, బాబు మాదిగ,పవన్‌కుమార్ మాదిగ, బాలచంద్రుడు మాదిగ, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు లక్ష్మీదేవి మాదిగ, తులసి మాదిగ, నారాయణమ్మ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి మండల నూతన కమిటీ ఎన్నిక



ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి మండల నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి గౌరవాధ్యక్షులుగా శివ మాదిగ, తాడిపత్రి మండల అధ్యక్షునిగా రాజేష్ మాదిగ, తాడిపత్రి మండల ఉపాధ్యక్షునిగా హరికృష్ణ మాదిగ, తాడిపత్రి మండల ప్రధాన కార్యదర్శిగా పెద్దిరాజు మాదిగ, తాడిపత్రి మండల కార్యదర్శులుగా యుగంధర్ మాదిగ, అభిషేక్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అమర్ మాదిగ. నరసింహులు మాదిగ, రామాంజనేయులు మాదిగ, నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# నాగాభరణ అలంకారంలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, జూలై 7 ప్రభాతవార్త



పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం నాగాభరణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాడమాసం పురస్కరించు కుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు నాగాభరణంతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, చంద్రమోహన్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచక్రభీమలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

పెద్దపప్పూరు, జూలై 7 ప్రభాతవార్త



మండలంలోని చిన్నపప్పూరు గ్రామ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీచక్రభీమ లింగేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు బాలుస్వామి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్రంతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అశ్వత్థానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.

# నేడు యల్లనూరులో సుపరిపాలనలో తొలి అడుగు

- పాల్గొననున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

యల్లనూరు, జూలై 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా యల్లనూరు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొంటారని టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్‌చార్జ్‌లు, యువత పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సిఐటియు ప్రజా సమ్మేళనం జయప్రదం చేయండి

నల్లచెరువు జులై 7 ప్రభాత వార్త.

మండల పరిధిలోని సిఐటియు అనుబంధ సంఘాల నాయకులకు సంఘం సభ్యులకు రైతులకు రైతు సంఘం నాయకులు ఈ నెల 9వ తేదీన బుధవారం ఉదయం 10.30 గంటలకు నల్లచెరువు సిఐటియు మండల ప్రాంతీయ కార్యాలయం వద్దకు చేరుకోవాలని మండల ప్రజలను కోరారు ఈ సందర్భంగా మండల సిఐటియు మండల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నల్లచెరువు లో కూడా అన్ని ప్రజాసంఘాల ఐక్యంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతు అలాగే కొంతమంది కి ఫోన్ ద్వారా సమాచారం తెలుపుతున్నామని అని తెలిపారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ తమ భాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 07-07-2025 PM 10:22 Page 1



## పెండింగ్ వేతనాలు అందించి సమస్యలు పరిష్కరించండి

**-మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు**



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు

ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త

తమకు గత 14 నెలలుగా పెండింగ్‌లో జీతాలు అందించి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్‌డబ్ల్యూఎస్ సీపీడబ్ల్యూ స్కీమ్ కార్మికులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందించారు. ఉదిరిపికొండ-ఉరవకొండ తాగునీటి పథకాని ౖ ప్రారంభించడానికిగాను సోమవారం మంత్రి ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంకు రాగా ఆయన్ను కలిసిన కార్మికులు సమస్యలను వివరించారు. కార్మికులు మాట్లాడుతూ స్కీమ్‌లో తాము గత 24 సంవత్సరాల నుండి 24 మంది పనిచేస్తున్నామని తమకు 14 నెలలుగా జీతాలు ఇవ్వలేదని మా జీతాల నుండి ఇపిఎఫ్ రికవరీ చేసినప్పటికీ 18 నెలలుగా తమ ఖాతాలకు జమ చేయకపోగా ఇఎస్ఐ కట్టలేదన్నారు. నీళ్ళు విడిచేందుకు వెళ్లే రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని కుటుంబ పోషణ కష్టంగా మారిందని తమకు షెడ్యూల్‌లో ఉన్న రేటు ప్రకారం ప్రతినెల 1వ తేదీన జీతాలు ఇచ్చి ఇపిఎఫ్ రెగ్యూలర్‌గా కట్టేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె.మల్లికార్జున, జె.ఉమాపతి, బి.హరీష్, జి.ఎర్రిస్వామి, వై.సాధిక్‌వలి, ఎన్.శంకరయ్య, బి.తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో ఘనంగా ఎంఆర్‌పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం



అమరవీరుల స్తూపంవద్ద కేక్ కట్ చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో సోమవారం ఎంఆర్‌పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ప్రైవేటు బస్టాండ్‌లోని దండోరా అమరవీరుల స్తూపంవద్ద అమరవీరులకు నివాళులర్పించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎల్.సా ్వమిదాస్ మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ డిమాండ్‌తో 1994 జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 20 మంది యువకులతో ఆవిర్భవించిన ఎంఆర్‌పీఎస్ లక్షల మంది కార్యకర్తలతో గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉద్యమం చేసి సుప్రీం కోర్టులో పిటీషన్ వేసి పోరాడి ఫలితంగా గత ఏడాది ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణకు అనుకూలమైన చారిత్రాత్మక తీర్పును సుప్రీం కోర్టు వెలువరించిందన్నారు. ఈ తీర్పు ద్వారా ఎస్సీలోవున్న 59 మాదిగ ఉప కూలాలకు జనాభా నిష్పత్తి ప్రకారం ఏబీసీ మూడు గ్రూపులుగా కేటగిరేషన్ చేసి మాదిగ, మాదిగ ఉప కూలాలకు న్యాయం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కౌకుంట్ల రవి, ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షులు చెన్నప్ప, నాయకులు ఓబన్న, సురేష్, రామాంజినేయులు, జయరామ్, నాగప్ప, వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ, రాకెట్లలో విరబూసిన బ్రహ్మకమలం

ఉరవకొండ, జూలై 7 ప్రభాతవార్త





రాకెట్లలో మాజీ సర్పంచ్ ఎం.అశోక్‌కుమార్ ఇంట్లో విరబూసిన బ్రహ్మకమలం

ఉరవకొండలో వార్త రిపోర్టర్ కె.ఆనంద్‌రావు ఇంట్లో విరబూసిన బ్రహ్మ కమలాలు

ఉరవకొండ పట్టణంతోపాటు రాకెట్లలో పలువురి ఇళ్లలో బ్రహ్మ కమలాలు సోమవారం తెల్లవారుజామున విరబూసాయి. పట్టణంలోని వార్త రిపోర్టర్ కె.ఆనంద్‌రావు ఇంట్లో 4 బ్రహ్మకమలాలు విరబూయగా, శ్రీనివాసులు ఇంట్లో మూడు బ్రహ్మ కమలాలు, మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని మాజీ సర్పంచ్ ఎం.అశోక్‌కుమార్ ఇంట్లో 12 బ్రహ్మ కమలాలు విరబూసాయి. బ్రహ్మకమలాలు విరమూసిన వెంటనే ఇంటి యజమానులు పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలాలపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మోక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మోక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతారు.

## ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

అమరాపురం జూలై7 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మార్పీఎస్ జెండాను మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల సమక్షంలో ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ దళిత నాయకులు కెంచప్ప,ఎ. నారాయణ, జయ కుమార్, ఆటో జెకె మూర్తి, నాగరాజు, నరసింహమూర్తి, సురేష్ ,దేవరాజ్, కుమార్, మల్లేష్ వర్మ, నరసింహమూర్తి ,రామచంద్రప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు శివకుమార్, గౌరవ అధ్యక్షుడు దేవరాజ్ , స్మృతి వనం అధ్యక్షుడు ఏ నారాయణలు మంద కృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ కోసం చేపట్టిన ఉద్యమాలను నాయకులు వివరించారు.

## రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారు

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**



గ్రామస్తులకు సుపరిపాలన కరపత్రాలు అందిస్తూ ఏడాది అభివృద్ధి తెలుపుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం రూరల్ జూలై 7 ప్రభాతవార్త

రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చూస్తారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు నాగేంద్రతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందిస్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ప్రస్తుతం అమలవుతున్న పథకాల్లో దాదాపు అన్నీ అందుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా ఇంట్లో ఉన్న పిల్లలందరికీ 15వేల రూపాయల చొప్పిన ఆర్థిక సాయం అందిందని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అదే సమయంలో కొందరు రేషన్ కార్డులు లేకపోవడం వలన పథకాలు అందడం లేదన్నారు. వీటిన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. తాము చేసింది చెప్పుకోవడానికి మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదని.. ఇంకా చేయాల్సిన వాటి గురించి చెబుతూనే.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిందని.. దీని వలన రాష్ట్రం అభివృద్ధిలో వెనక్కుపోయిందన్నారు. కానీ ఏడాదిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ గాడిలో పెట్టారన్నారు. ఇప్పటికే పోలవరం పూర్తి చేసేందుకు వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని.. ఈ ఏడాది కాలంలోనే అమరావతి నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. ప్రజలకిచ్చిన అన్ని హామీలు నెరవేర్చడంతో పాటు రాష్ట్రాభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, కమతం కాటమయ్య, విజయ సారధి, మద్దిలేటి, రాఘవరెడ్డి, ఆదినారాయణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 34 ఏళ్ల తర్వాత భేటీకి వచ్చిన మల్కాపురం పీర్లు

బత్తలపల్లి, జూలై 7 ప్రభాతవార్త



బత్తలపల్లిలో ఊరేగింపుగా వెలుతున్న మల్కాపురం గ్రామ పీర్లు

మొహర్రం వేడుకల లో భాగంగా 34 ఏళ్ల తర్వాత ధర్మవరం మండలం మల్కాపురం గ్రామ పీర్లు భేటీకి బత్తలపల్లికి వచ్చాయి. గతంలో మండలంలోని 24 గ్రామాలకు చెందిన పీర్లు వెంకటగారిపల్లి సత్రం వద్ద బేటి అయ్యేవి. 1992లో అక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడం వల్ల బేటి కి కొన్ని గ్రామాల పీర్లు వెల్లడం లేదు. అప్పటి నుంచి మల్కాపురం పీర్లు కూడా భేటీకి వెళ్లడంలేదు. ఇప్పుడు బత్తలపల్లి కూడలిలో సోమవారం జరిగే భేటీకి ఆ గ్రామానికి చెందిన పేర్లు రావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మల్కాపురంలో గ్రామోత్సవం అనంతరం పోట్లమర్రికి చేరుకున్న పీర్లకు ఇక్కడ పీర్లు ఘనస్వాగతం పలికి భేటీ తీసుకున్నారు. అక్కడ నుంచి బత్తలపల్లి కూడలికి రెండు గ్రామాలకు చెందిన పీర్లు తరలివెళ్లాయి. 9 సంవత్సరాల తర్వాత మళ్లీ రెండు గ్రామాలకు చెందిన పీర్లు బేటి తీసుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఏడాది పరిపాలన కరపత్రికల పంపిణీ

అమరాపురం జూలై 7 ప్రభాతవార్త



కరపత్రికలు అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామపంచాయతీ కనకనపల్లి గ్రామం లో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం సందర్భంగా ఇంటిం టికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఏడాదిలోపు ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాల గురించి తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజుతారక్ ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. ఈ సందర్భం గా మంజు తారక్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ప్రతి కుటుంబానికి దీపం పథకం కింద ఉచిత గ్యాస్, తల్లికి వందనం, పింఛన్లు పెంచడం, త్వరలోనే విడుదల చేసే మహిళలకు ఉచిత బస్సు, రైతులకు అందించే ఆర్థిక చేయూత, గ్రామ అభివృద్ధిపై చేపట్టిన సంక్షేమపథకాలువంటి అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పే స్వామిల సారత్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తున్నట్లు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర, తిప్పేస్వామి, ఓ.తిప్పేస్వామి, నాగరాజు, జయరాం, వినయ్ తదితరులతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

అమరాపురం జూలై 7 ప్రభాతవార్త

అమరాపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప అధ్వర్యంలో మడకశిర పట్టణంలో ఉన్న జె. వి. ఆర్.షాదిమాహల్ నందు నియోజకవర్గస్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చేసినట్లు వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్, పార్లమెంట్ పరిశీలకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ రెడ్డి,రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాష్ట్ర ఆర్గనైజేషన్ యాక్టివిటీ వజ్ర భాస్కర్ రెడ్డి, సత్యసాయి జిల్లా జె సి ఎస్ ఇంచార్జ్ జీను మహేష్ బాబు ముఖ్య అతిథులుగా మడకశిర కి విచ్చేయుచున్నారు.కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు ,ఉప సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ అనుబంద విభాగం అధ్యక్షులు, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు ,సచివాలయం కన్వీనర్లు, మాజీ డీలర్లు ,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మండలం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## భాధితురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కుపంపిణీ

ధర్మవరం, జూలై 7(ప్రభాతవార్త)



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న టీడీపీనాయకుడు మహేష్

వివిధ రకాల జబ్బులతో బాధపడుతూ ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రిలలో చికిత్సలు పొంది సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తున్నారని టీడీపీ నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేశౌచౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో ముదిగుబ్బ మండలానికి చెందిన తుమ్మలపద్మావతికి పరిటాలశ్రీరామ్ ఆదేశాల మేరకు రూ.58వేల సీఎం ఆర్ఎఫ్ చెక్కును పంపిణీచేశారు. వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను సీఎం ఆర్ఎఫ్ ద్వారా తిరిగి ఇవ్వడం సంతోషంగా ఉందని బాధితురాలు పేర్కొన్నారు. దీంతో ఆమె సీఎం చంద్రబాబునాయుడు, పరిటాలశ్రీరామ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చింతపులుసు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం...!



కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు హరీష్,ఎమ్మార్పీఎస్ నాయకులు.

ధర్మవరం, జూలై 7 (ప్రభాతవార్త):

ధర్మవరంపట్టణంలోని గాంధీనగర్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్‌నాయకులు ఘనంగాజరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా బీజేపీ నాయకులు హరీష్, జిల్లా ఉపాధ్యక్షులు సాకేఒబుళేశులుహాజరై జెండా ఆవిష్కరించారు.అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌అంబేద్కర్ విగ్రహానికిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందక్రిష్ణమాదిగ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకు న్నారు. ఏబీసీడీ వర్గీకరణ కోసం మందక్రిష్ణమాదిగ చేసిన పోరాటాల కృషి నేరవేరిందని" ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌సీనియర్ నాయకులు బూదెప్ప, సాకేనాగరాజు, నారాయణ, పెద్దన్న, గజ్జల శివప్రసాద్, గజల నరసింహులు, గోపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన భార్య, బిడ్డలను భర్తకు అప్పగించిన పోలీసులు.

ధర్మవరం, జూలై 7(ప్రభాతవార్త)




తప్పిపోయిన భార్య,బిడ్డలను భర్తకు అప్పగిస్తున్న టూటౌన్ సీఐరెడ్డప్ప

తప్పిపోయిన భార్య, బిడ్డలను భర్త రామకృష్ణకు టూటౌన్ సీఐ రెడ్డప్ప సోమవారం అప్పగించారు. ఆదివారం భర్తతో గొడవపడి ఎర్రమ్మ, ఇద్దరు బిడ్డలతో కలసి ఇంటినుండి వెళ్లిపోయింది. దీంతో రామకృష్ణ టూటౌన్ పోలీసులకు పిర్యాదు చేశారు. దీంతో సీఐ రెడ్డప్ప పోలీసులకు రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి బళ్లారిలోని ఆశ్రమంలో ఉన్నట్టు తెలుసుకుని అక్కడికి వెళ్లి ధర్మవరం టూటౌన్ పోలీస్ స్టేషన్కు పిలుచుకుని వచ్చారు. అనంతరం భర్త రామకృష్ణను స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి బార్య, బిడ్డలను సీఐ రెడ్డెప్ప అతడికి అప్పగించారు.

## చదువులోవెనుకబడిన విద్యార్థులను మెరుగుపరచడం కోసమే విద్యా శక్తి

వజ్రకరూరు జూలై 7 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ తిమ్మప్ప

చదువులో వెనుకబడిన విద్యార్థులను మెరుగుపరచడం కోసమే ప్రభుత్వం విద్యాశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఎంఈఓ లు ఎర్రిస్వామి తిమ్మప్పలు తెలిపారు. సోమవారం మండలంలోని కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యా శక్తి కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గణితము సైన్సు ఆంగ్లం వెనుకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు అదనంగా సమయాన్ని కేటాయించి వారికి బోధించి, వారిలో నైపుణ్యం పెంపొందించడం కోసం ప్రత్యేక శిక్షణా తరగతులు బోధించడం జరుగుతుందన్నారు. పాఠశాల సమయం దాటిన తర్వాత సాంకేతికత వినూతన బోధన పద్ధతులు ఉపయోగించి శిక్షణ ఇస్తామన్నారు. ఈనెల10న నిర్వహించే మెగాపేరెంట్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించాలని హెచ్ఎం వేణుగోపాల్ కు సూచించారు. సమీక్ష సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు అర్ధనగ్నంగా నిరసన

పుట్టపర్తి టౌన్, జులై 7, ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న కార్మికులు

తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వినూత్నంగా అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యం లో ఈనిరసన కార్యక్రమంచేపట్టారు. ఈసందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆధర్వంలో నిర్వహించిన ఈనిరసన కార్యక్రమానికి మున్సిపల్‌మినిస్టీయల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.నరసింహులుపాల్గొని మద్దతుపలికారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, జీవో నెంబర్ 30 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని హెల్త్ అలవెన్స్, రిస్క్ అలోవెన్స్ అమలు చేయాలని, ఆప్కాస్ కార్మికులు అందరినీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై ఎన్నోసార్లు అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పితే ఈనెల 12 అర్ధరాత్రి నుంచి సమ్మెలోకి పోతామని హెచ్చరించారు. తక్కువ వేతనాలతో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మినిస్టియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న ఆందోళనను తమ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పైపల్లి గంగాధర్, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు యూనియన్ నాయకులు రమణ, రామదాసు, సద్దాం హుస్సేన్, నాగార్జున, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎస్.రాజు సతీమణి ఉమాదేవి

**బ్రహ్మరథం పట్టిన పట్టణ మహిళలు ప్రజలు**

మడకశిర జులై 07 ప్రభాతవార్త:



ప్రజలకు సుపరిపాలన కరపత్రాలను అందిస్తూ ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబునాయుడు పిలుపునిచ్చిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు వారి సతీమణి కూడా కదం తొక్కారు. ఎమ్మెల్యే ఎంఎస్.రాజు నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తుంటే తాజాగా ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి మడకశిర లో ప్రచారం చేసింది. మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు నిర్విరామంగా నియోజకవర్గంలో సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసింది. అయితే కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంలో ఎం.ఎస్.రాజు గారికి తమ ధర్మపత్ని ఎం.ఎస్.ఉమాదేవి కూడా సహాయసహకారాలు అందిస్తున్నారు. నియోజకవర్గంలో ఓ వైపు ఎం.ఎస్.రాజు పర్యటిస్తుంటే...మరోవైపు వారి సతీమణి ఎం.ఎస్.ఉమాదేవి పర్యటిస్తున్నారు. మడకశిర పట్టణంలోని 13, 14 వార్డుల్లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ మహిళలను చైతన్యపరుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఉమాదేవికి మడకశిర పట్టణ మహిళలు బ్రహ్మరథం పట్టారు. వారితో కలిసి ఇంటింటికీ తిరిగి సుపరిపాలనతొలిఅడుగు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## తాగునీటి పథకం కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

పుట్టపర్తి టౌన్, జులై 7, ప్రభాతవార్త



కలెక్టరేట్ ముందు నిరసన తెలుపుతున్న తాగునీటి కార్మికులు

అత్యంత కరువు కాలంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రారంభించిన శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం ప్రాజెక్టు కు కావలసిన నిధులు బడ్జెట్ లో ప్రవేశం పెట్టి ఈ పథకానికి పూర్వ వైభవం తీసుకురావాలని హిందూపురం, పెనుకొండ తాలూకా ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో శ్రీరామ్ రెడ్డి తాగునీటి ప్రాజెక్ట్ కార్మికులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో 2009వ సంవత్సరం శ్రీరామ్ రెడ్డి తాగునీటి పథకం ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు పైప్ లైన్ ద్వారా గ్రామాలకు త్రాగునీరు సమృద్ధిగా అందించడం జరుగుతోందన్నారు. అయితే ప్రభుత్వం ఆ ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు దాదాపు 15 నెలల నుంచి జీతాలు ఇవ్వలేని దుర్భరపరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ పథకంపై సుమారు 8 మండలాలలోని గ్రామాల ప్రజలు ఆధారపడి ఉన్నారన్నారు.దీంతో కార్మికులు పని ఆపడంతో మా గ్రామాలలో నీటి కొరత ఏర్పడుతోందని గుర్తు చేశారు. కావున అధికారులు శ్రీరామ్ రెడ్డి తాగునీటి ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించి, ఆ పథకానికి పూర్వవైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిఎంసి మెంబర్ ఎం.నరసింహమూర్తి, సిఐటియు కార్యదర్శి పై పల్లి గంగాధర్, గ్రామస్తులు నాగేంద్ర, అంజినప్ప, శ్రీరాములు, మురళిశంకర్, వెంకటేశప్ప తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం అందిందా.. ఆనందంగా ఉన్నారా..

**- ఇసుకలో ఆటలాడుతున్న విద్యార్థులతో ఎమ్మెల్యే**

అగళి, జులై 7 ప్రభాతవార్త



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మండల పరిధిలోని గాయత్రి కాలనీ గ్రామానికి సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి వ ఎళ్తుండగా అకస్మాత్తుగా విద్యార్థులు ఇసుకలో ఆటలాడుతుండగా వారితో ముచ్చటించారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా, ఎవరి ఖాతాల్లోకి పడ్డాయి అని ప్రశ్నించడంతోపాటు ఎవరు ఆ డబ్బులు వేశారు అని విద్యార్థులను ప్రశ్నించగా మా అమ్మ ఖాతాల్లోకి పడ్డాయని, వాటిని చంద్రబాబు తాత ఇచ్చారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అందించిన దుస్తులు బాగున్నాయా, షూలు బాగున్నాయా, బ్యాగులు బాగున్నాయా అని విద్యార్థులను అడిగి ఎమ్మెల్యే తెలుసుకున్నారు. విద్యార్థులు డబ్బులు తమ అమ్మ ఖాతాల్లోకి పడటంతోపాటు డ్రస్సులు, బ్యాగులు, షూలు, ఇవ్వడంతోపాటు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్నారని, బాగా తింటున్నామని ఎమ్మెల్యేకు తెలిపారు.

## ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ లో మహిళలకు మహా జాబ్ మేళా

**జూలై 9న వెలుగు కార్యాలయంలో ఇంటర్వ్యూలు,**

**ఏ.పి.ఎం సాంబశివుడు,**

తాడిమర్రి జూలై 7 (ప్రభాతవార్త)

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వస్త్ర తయారీలో అగ్రగామిగా నిలిచిన ఆదిత్య బిర్లా గార్మెంట్స్ లిమిటెడ్ సంస్థలో పనిచేయుటకు అర్హులైన మహిళలకు జూలై 9వ తేదీన మండల కేంద్రంలోని డిఆర్డిఏ వెలుగు కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపిఎం సాంబశివుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కడప జిల్లా పులివెందులలో ఏర్పాటైన ఆదిత్య బిర్లా గార్మెంట్స్ సంస్థలో ఉచిత టైలరింగ్ శిక్షణ కోసం 5,వ తరగతి మరియు ఆపై విద్యను అభ్యసించిన 18,సం నుండి 35, సం, లోపు మహిళలు అర్హులని వారిని ఇంటర్వ్యూలు ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఎంపిక కాబడిన మహిళలకు జనరల్ షిఫ్ట్ ఉదయం 9:00గంటల నుండి సాయంత్రం 5:30 నిమిషాల వరకు ఉంటుందని వేతనం కింద నెలకు రూ 9181 జీతం చెల్లించడం జరుగుతుందని అన్నారు. అలాగే నెలవారి హాజరు బోనస్ కింద1000, రూపాయలు చెల్లించడంతోపాటు శిక్షణ కోసం వెళ్లేందుకు బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. చట్టపరమైన పిఎఫ్, ఈఎస్ఐ, మరియు గ్రాట్యూటీ, మరియు డాక్టర్ కౌన్సిలింగ్ తోపాటు వైద్య సౌకర్యాలు లభిస్తాయని అన్నారు. చిన్న పిల్లల తల్లులకు క్రీచ్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

వజ్రకరూరు జూలై 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జై భీమ్ రావు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రామప్ప నాయక్ మాట్లాడుతూ సేవే లక్ష్యంగా పార్టీ పని చేస్తోందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని సమాజానికి సేవ చేయాలన్నారు. ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# సమాజంలో అన్ని వర్గాల వారికి చదువు అందించిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే

### భారత తొలి ఉద్యమ స్ఫూర్తి ప్రదాత చరిత్రను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి. ఎమ్మెల్యే రాజు

**మడకశిర టౌన్ జులై 7 ప్రభాతవార్త,**

భారతదేశంలోని ప్రతి వర్గానికి చదువు అందాలని, చదువు ఏ ఒక్కరికీ సొంతం కాదు, అది అందరి హక్కు అని అన్ని వర్గాల ప్రజలకు చదువును అందించేందుకు పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే చరిత్రను ప్రతి విద్యార్థి తప్పకుండా తెలుసుకోవాలని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు. సోమవారం పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే జూనియర్ కాలేజీక్యాంపస్‌ను ఎం.ఎస్.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. హాస్టల్ విద్యార్థులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఇంకాఏమైనా అవసరాలు ఉన్నాయా లేదా అనేవిషయాలను ఆరాతీశారు. అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే చేసిన పోరాటాల ఫలితంగానే నేడు మన దేశంలో మహిళలు పెద్దపెద్ద స్థానాల్లో నిలిచారు. విద్య అనేది కేవలం ఒక్క వర్గానికి మాత్రమే కాదు...అన్ని వర్గాలకు అందాలని కోరుకున్న మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే. అన్నివర్గాలకు విద్య,జ్ఞానం అందాలని ఆనాడు మహాత్మాజ్యోతిబాపూలే చేసిన ఉద్యమాలు నేటిభారతీయులందరికీ స్ఫూర్తిదాయకం. నేడు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు ఏవీ ఆనాడు మహాత్మా జ్యోతిబాపూలేకు, భారత రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు అందలేదన్నారు. ఒకవేళ ఇన్ని సదుపాయాలు అంది ఉంటే, వాళ్లు ప్రపంచస్థాయిలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేవారు. కానీ వారికి ఏసదుపాయాలు లేకున్నాప్రపంచ మేధావులుగా, ఉద్యమ స్ఫూర్తిప్రదాతలుగా నిలిచారంటే వారిని ప్రతిభారతీయుడు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. భావితరాలు సైతం ఈ మహనీయుల చరిత్ర తెలుసుకుని, స్ఫూర్తిని పొంది వారి లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నత స్థానాలకు ఎదగాలనే ఉద్దేశంతోనే గురుకులాలకు, విద్యాలయాలకు వారి పేర్లను పెట్టడం జరిగింది. ఈ విషయాలను ప్రతి విద్యార్థి తప్పకుండా గ్రహించాలి, వారిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు కాంక్షించారు. విద్యార్థులకు వసతి గృహంలో ఉండేందుకు అవసరమైన సామగ్రితో పాటు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు ఎమ్మెల్యే. మాజీ ఎమ్మెల్సీ లు అందించారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ, కళాశాల ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇల్లు, స్థలం ఇవ్వాల్సిందే

### శ్మశాన వాటిక సమస్యలు సైతం తక్షణమే పరిష్కరించాలి

### తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆదేశం

**మడకశిర టౌన్ జులై 7 ప్రభాతవార్త,**

మడకశిర నియోజకవర్గంలో ఇల్లులేని ప్రతి పేదవారిని గుర్తించాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ స్థలం లేకుంటే పట్టా స్థలం ఇచ్చి, ఇల్లు కట్టించేందుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలోని తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులకు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు ఆదేశించారు. పట్టణంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తహసీల్దార్లు, హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ:నియోజకవర్గంలో ఏ ఒక్కరూ సొంత ఇళ్ల స్థలం, సొంత ఇల్లు లేకుండా ఉండకూదన్నారు. సొంత ఇళ్ల స్థలం, సొంత ఇల్లు లేని వారిని అధికారులు గుర్తించాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పేదవాడికి సొంత స్థలం, ఇల్లు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా కొన్ని గ్రామాల్లో కొన్ని వర్గాలకు శ్మశానవాటికలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇలాంటి సమస్యలను సైతం గుర్తించాలని, శ్మశానవాటిక సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామస్థాయి, మండలస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పేదవారికి ఉచితంగా నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా, వాటిని సామరస్యంగా పరిష్కరించాలని, అవసరమైన సహాయసహకారాలు అందించాలని సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, అధికారులు.తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ నాయుడు కుటుంబానికి ఎల్లవేళలా తెదేపా అండగా ఉంటుంది.

### ఎంపీ బి కే పార్థసారథి

**రొద్దం. జులై 7 ప్రభాతవార్త**



మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంపీ బీకే పార్థసారథి.

స్థానిక మాజీ పంచాయతీ కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎంపీ బీకే పార్థసారథి మృతదేహానికి పూలమాల తెలుగుదేశం జెండా కప్పి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యున్ని కోల్పోవడం చాలా బాధాకరమని నివాళులు అర్పించడం జరిగింది కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటామని భరోసాఇస్తూ ఆర్థికసాయం అందజేశాడు ఈ కార్యక్రమంలో శుభ రత్నమ్మ రొద్దం నరసింహులు చిన్నపయ్య మురళి ఉగ్గిరప్ప నాగరాజు,సత్తి ఎల్.వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## పాండు రంగస్వామి వేడుకల్లో ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

**అగళి, జులై 7 ప్రభాతవార్త**



రథోత్సవంలో పాల్గొన్న దృశ్యం

ఎమ్మెల్యే ఎంఎస్. రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తిలు పాండు రంగస్వామి రథోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ మండలి వారు వీరిని ఘనంగా సన్మానించారు. పాండురంగస్వామి ఆశీస్సులను తీసుకున్నారు. గత రెండు రోజులుగా ఏకాదశి, ద్వాదశిని పురస్కరించుకుని దర్జీ సోదరులు రెండు రోజులుగా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై పాండురంగస్వామి ఆశీస్సులను మహా మంగళహారతిలను పుచ్చుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూరి జన్మదిన వేడుకలు జరుపుకున్న అభిమానులు

**తాడిమర్రి జులై 7 (ప్రభాతవార్త)**



కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి అభిమానులు

మండల కేంద్రంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ( వరదాపురం సూరి) జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులు నిడిగిల్లు మాజీ సర్పంచ్ గోనుగుంట్ల వెంకట నాయుడు, నార్సింపల్లి అశ్వర్థ నారాయణ, పోడమల మంజునాథ్, శేషాద్రి నాయుడు, ఆలం శేషా నాయుడు, కునుకుంట్ల ఓబిరెడ్డి, నార్సింపల్లి రవి, నీరుగంటి వెంకటేష్, చిల్ల కొండయ్య పల్లి మల్లికార్జున, పుల్లప్ప, నరసింహులు తోపాటు పెద్ద ఎత్తున అభిమానులు హాజరై పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజాసేవకు అంకితం అవ్వాలని ఆకాంక్షించారు.



మాజీ ఎమ్మెల్యే పేరు మీద ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు, అర్చన చేపిస్తున్న అభిమానులు

## సంక్షేమ పథకాలు అందని వారి కోసమే ఇంటింటి సర్వే

### - గోరంట్ల 1వవార్డులోని ఆంజనేయస్వామి కాలనీలో ఇంటింటి ప్రచారంలో తెలుగు తమ్ముళ్లు

**గోరంట్ల, జులై 7 ప్రభాతవార్త**



కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

కూటమి ప్రభుత్వ పాలనలో సమాజంలోని వివిధ వర్గాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత వుండి ఎవరికైనా అందకపోతే వారిని గుర్తించి ఆ పథకాలు వర్తింప చేయడానికి డోర్ టు డోర్ క్యాంపెయింగ్ నిర్వహిస్తున్నామని మాజీ సర్పంచు నిమ్మల చంద్రశేఖర్ తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు సోమవారం గోరంట్ల పట్టణంలోని 1వవార్డు పరిధిలో గల ఆంజనేయస్వామి కాలనీలో ఆ ప్రాంత పంచాయతీ వార్డు మెంబర్ అగిశం లక్ష్మీనాగరాజు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి కాలనీలోని రచ్చకట్టవద్ద స్థానిక ప్రజలకు పార్టీ ముద్రించిన కరపత్రాల పంపిణీ చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అర్హత వుండి ఏదైనా కారణాల వల్ల పథకాలు అందకపోతే వాటిని పరిశీలిస్తున్నామని సాధ్యమైనంతవరకు ఆ సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో క్లస్టర్ ఇంచార్జ్ మల్లాపల్లి నరేష్‌యాదవ్, కక్కల రఘునాథ్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్, డీలర్ అజంతుల్లా, దేవరకొండ ఉమాశంకర్, వడ్డే అమర్, కురుబ మల్లికార్జున, వాల్మీకి సోమశేఖర్, గుంటిపల్లి చంద్ర, ఆకుల చలపతి, కడప రామాంజి, డీలర్ శంకర, రమేష్, వార్డు మెంబర్ రామచంద్ర, కర్ణ సోము తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**అగళి, జులై 7 ప్రభాతవార్త**



పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మండల పరిధిలోని కెంకెర గ్రామంలో సుపరిపాలన తొలి అడుగులో బాగుంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందిస్తూ చేసిన పనిని చెబుతూ వెళ్తుండగా అకస్మాత్తుగా రైతులు సాగు చేసిన టమోటా పంటను పరిశీలించి దుక్కి చేయడానికి, సాగు చేయడానికి విత్తనాలు విత్తడానికి మందులు, ఎరువులు వేయడానికి ఎంత ఖర్చు అయిందన్న విషయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలను తనిఖీచేసి పరిశీలించిన ఎమ్మెల్యే

**అగళి, జులై 7 ప్రభాతవార్త**



విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

మడకశిర ఎమ్మెల్యే, టిటిడి మెంబర్ ఎంఎస్ రాజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, కెంకెర గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి ముచ్చడించడంతోపాటు ఎమ్మెల్యే స్వయంగా పుస్తకం తీసుకుని విద్యార్థులతో పద్యాలను, పాటాలను అడగగా విద్యార్థులు సక్రమంగా స్పందించి ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడంతో ఎమ్మెల్యేతోపాటు గుండుమల సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ పని చేస్తున్న టీచర్‌ను అభినందించారు.

## గుత్తిలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జూలై 7 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో సోమవారం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు సునీత, శ్రీదేవి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చౌదరి, దిల్‌కా శ్రీనివాసులు, టైలర్ బాష, రామకృష్ణ, దాదా ఖలందర్, లాలెప్ప, పక్కీరప్ప, జయరాముడు, ఓబులేసు, రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలు,

### జలధి కార్యక్రమంతో ముగిసిన పీర్ల పండుగ,

**తాడిమర్రి జూలై 7 (ప్రభాతవార్త)**



జలధివాసానికి వెళ్తున్న పీర్లు

మండల కేంద్రంలో సోమవారం మొహరం పీర్ల పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత వారం రోజులుగా విశేష పూజలు అందుకున్న పీర్ల దేవుళ్ళను వెండి ఆభరణాలతో పాటు పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి సన్నాయి వాయిద్యాలు డప్పుల మోతలనడుమ గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగాఊరేగింపు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పీర్ల దేవుళ్ళ అగ్నిగుండం ప్రవేశం చేసిన తరువాత జలధి కార్యక్రమానికి తరలించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తుల హాజరై పానకాలు చెల్లించి చక్కెర చదివింపులు చేపించి మొక్కులు తీర్చుకున్నారు.

## బిసి వసతి గృహాన్ని సందర్శించిన తహశీల్దారు శ్రీధర్

**గుడిబండ జులై 07 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోరుబాగలు గ్రామంలో ఉన్న బిసి బాలుర వసతి గృహాన్ని తహశీల్దారు శ్రీధర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన బాలుర వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం, సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.తదనంతరం వంటశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ త్యాగరాజు వసతిగృహం సిబ్బంది పాల్గొన్నారు.



వంటశాలను పరిశీలిస్తున్న తహశీల్దారు

## ఘనంగా పెద్ద సరిగెత్తు

**శెట్టూరు. జులై. 07. ప్రభాతవార్త.**

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సోమవారం మొహరం. పండుగ నేపథ్యంలో పెద్ద సరిగెత్తు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు . భక్తాదులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాను కాలను స్వామివారికి సమర్పించి. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుండి ఉపవాస దీక్షతో సాయంకాలం స్వామివారికి నైవేద్యంగా పానకాలను సమర్పించి తమ మొక్కుబడిన తీర్చుకోవడమే గాక ఉపవాస దీక్షని విరమించుకున్నారు యువకులు. కేరింతల పెడుతూ అగ్నిగుండం చుట్టూ నృత్యాలు చేశారు. ఎటువంటి అవాంఛనీయాలు జరగకుండా పోలీస్ శాఖ వారు బందోబస్తు నిర్వహించారు. ఈ మొహరం మంగళవారంతో ముగియనుందని. నిర్వాహకులు తెలియజేశారు

## రైతులకు కందులు మినీ కిట్లు పంపిణీ

### సాగు చేసి పంట నమోదు చేయించుకోవాలి



రైతులకు కందులు పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారులు నాయకుల దృశ్యం

**కొత్తచెరువు జులై 7 ప్రభాతవార్త.**

కొత్తచెరువు మండలం పరిధిలోని కొత్తచెరువు గ్రామములో రైతు సేవ కేంద్రాలలో సోమవారం రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం క్రింద సబ్సిడీ పై కందులు వ్యవసాయ అధికారి సతీష్ బాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కొత్తచెరువు మండలం క్రింద కందులు ఎల్.ఆర్.జి52 రకం 14.80 క్వింటాళ్లు మరియు ఎల్.ఆర్.జి105 రకం 13క్వింటాళ్ళు వెరసి మొత్తం 27.80 క్వింటాళ్ల కందులను ఏపీ సీడ్స్ ద్వారా కొత్తచెరువు లోని వివిధ రైతు సేవ కేంద్రాలకు సరఫరా చేయడం జరిగినది. రైతులు ఈ యొక్క కందులను సాగుచేసి అలాగే పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి యస్.సతీష్ బాబు తెలియజేసినారు. ఈ కార్యక్రమము లో టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, జనసేన కన్వీనర్ శివప్రసాద్, రైతు సేవా కేంద్రం సిబ్బంది బి.రెడ్డప్పచౌదరి, కె.చందన, కె.గాయత్రి,రైతులు పాల్గొన్నారు

## లేపాక్షిలో ఘనంగా ఫోటోగ్రాఫర్స్ వర్క్‌షాప్




కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు

**లేపాక్షి, జూలై 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో కెనాన్ కంపెనీ వారి ఆధ్వర్యంలో సోమవారం ఫోటోగ్రాఫర్స్ వర్క్ షాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లేపాక్షి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎస్ఐ నరేంద్ర, కర్నాటక ప్రెసిడెంట్ నగేష్ ,ఏపి స్టేట్ ప్రెసిడెంట్ కిరణ్, లేపాక్షి యూనియన్ ప్రెసిడెంట్ మహేష్, కెనాన్ టెక్నీషియన్ రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఫోటో వీడియోగ్రాఫర్లు తమ వృత్తిలో నాణ్యత పెంచుకొని మంచిగా ఫోటోలు తీయాలని తెలిపారు. అనంతరం యూనియన్ ప్రెసిడెంట్ మహేష్ మాట్లాడుతూ అసోసియేషన్ భవన నిర్మాణానికి స్థలం కావాలని కోరగా తహశీల్దార్ స్పందించి త్వరలోనే అసోసియేషన్‌కు స్థలం ఇస్తామని తెలిపారు. అనంతరం అధికారులను, అసోసియేషన్ ప్రెసిడెంట్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి, హిందూపురం, చిలమత్తూర్, గోరంట్ల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ జయంతిని విజయవంతం చేయండి

### మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్

**గుడిబండ జులై 07 ప్రభాతవార్త**



డిఎల్ యంజారేగౌడ్

మండల కేంద్రంలో నేడు మంగళవారం జరిగే వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్ వైకాపా నాయకులు,కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలకు మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఎరగుడి వాసి మృతి

**బెలుగుప్ప, జులై 7 ప్రభాతవార్త**



మృతుడు తిప్పేస్వామి (ఫైల్‌ఫోటో)

బెలుగుప్ప మండల పరిధిలో ఎరగుడి గ్రామానికి చెందిన హెచ్.తిప్పేస్వామి(52) కణేకల్లు మండలంలోని గోపులాపురంకి వెళ్లి ఉండగా పనులను ముగించుకుని సొంత గ్రామానికి బైక్‌పై వస్తుండటంతో లారీ ఢీ కొనడంతో బలమైన గాయాలు అయ్యాయి. దీంతో నిన్నటి రాత్రి అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందాడని అతని భార్య శ్యామల తెలిపారు. అతనికి ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారన్నారు. దీంతో కుటుంబ పెద్దను పోగొట్టుకోవడంతో ఆ కుటుంబ సభ్యులు విలపించారు. ఆగ్రామానికి చెందిన టిడిపి నాయకులు సంతాపం తెలియజేశారు.

## పదవీ విరమణ పొందిన పరిపాలన అధికారి దామోదరయ్య



దామోదరయ్య దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జులై 7 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం దామోదరయ్య, అతని భార్య భాగ్యలత పదవి విరమణ పొందిన దామోదరయ్యకు ఎంపిపి పెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్దతిప్పయ్య సమక్షంలో ఘనంగా సన్మానించారు. దామోదరయ్య 30-6-2025వ పదవీ విరమణ పొందగా, సోమవారం పదవీ విరమణ సభను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యాలయంలో 3 సంవత్సరాలు పని చేశారని, ఈ అధికారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా ఎంపిడిఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ప్రతి పనిని ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తూ వచ్చారని, ఇకనైనా శేష జీవితం ఆరోగ్యవంతంగా ఉండాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ.. ప్రతి చిన్న పనిని అతనితో చెప్పుకుని మేము చేసేవారమని అతనిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పుష్పవతి, మాజీ వైస్ ఎంపిపి తిమ్మప్ప, రామ్మోహన్ చౌదరి, రామిరెడ్డి, పెద్దన్న, వ్యవసాయ అధికారి పృథ్వ సాగర్, ఏపిఓ మురళీకృష్ణ, కెజిబివి ప్రిన్సిపాల్ నాగరత్నభాయ్, ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యానిమేటర్ పేరుతో నయా దందా

### దివ్యాంగుడి భార్యతో మాయ మాటలు చెప్పి సంతకం

### నువ్వు సంతకం పెట్టకపోయిన నేను ఎలా డ్రా చేస్తానో చూడు అని దౌర్జన్యం

**శెట్టూరు. జులై 07. ప్రభాతవార్త**



బాధితుడు సామేలు (ఫైల్‌ఫోటో)

మండలంలోని అనుంపల్లిగ్రామంలో ఓ యానిమేటర్ నయా దందాకు తెరలేపారు. అదేమిటంటే గతనాలుగు నెలల క్రితం ప్రభుత్వం PM.AJAY.unnathi. లోన్ ను అనుంపల్లి గ్రామానికి మంజూరు చేసింది.అయితే ఈ లోన్ ను అందులో పనిచేస్తున్న యానిమేటర్ నేను ఒక సంఘానికి లీడర్ అని చెప్పి సంఘ సభ్యులకు తెలియకుండా వారి సంతకాలు కూడా యానిమేటర్ పెట్టుకొని తమకు3లక్షల రూపాయలు లోన్ ను మంజూరు చేయించుకున్నారు.బ్యాంక్ మేనేజర్ కు యానిమేటర్ పై అనుమానంతో సంఘ సభ్యులకు చరావాణీ ద్వారాఅభిప్రాయాలను కనుగొనడంతో మేము సంతకాలు ఏమిచేయలేదని మాకు తెలియదని సంఘ సభ్యులు తెలపడం తో సంఘం ఖాతా లోకి పడిన3లక్షల మొత్తాన్ని విత్ డ్రా చేయకుండా మేనేజర్ పెండింగులో ఉంచారు. అయితే ఇటీవలేప్రభుత్వం సంఘం రిజిస్టేషన్ పేరుతోప్రతి సభ్యురాలు ముఖచిత్రం ద్వారాఅందులో ముఖచిత్రం భద్రపరచే క్రమంలో యానిమేటర్ దూకుడు ప్రదర్శించారు. దివ్యాంగులు అనికూడా చూడకుండా అతని భార్య వద్దకు వెళ్లి ఫోటో తీసుకొని రిజిస్టర్ లో ఖాళీ పేపర్ పై సంతకం పెట్టించుకొన్నారు ఎందుకని ఆమె అడిగితే సంఘం కలిసినట్టు అనిచెప్పారు అని బాధితుడు సామేలు ప్రభాతవార్తతో తెలియజేశారు.

## సౌమ్యశ్రీకి పీహెచ్‌డీ పట్టా ప్రధానం

**బళ్లారి, జూలై07, ప్రభాతవార్త;**



హెచ్.సౌమ్యశ్రీ

విజయనగరం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధన విద్యార్థినీ హెచ్.సౌమ్యశ్రీకి పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేశారు. విజయనగరంలోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె.ఎస్.లోకేష్ మార్గదర్శకత్వంలో తయారు చేసిన ఎలక్ట్రోయాక్టివ్ ఎన్-4 మాక్రోసైకిల్స్ ఫర్ సస్టైనబుల్ ఎనర్జీ ప్రొడక్షన్ అనే ఆమె థీసిస్‌కు విజయనగరం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టా ప్రదానం చేసిందని యూనివర్సిటీ అధికారులు ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

